సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 3 జూలై 2024
పేజీలు : 10

## ఐదేండ్లలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశాం



- ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్
- గ్రామాల్లో రూ.1కోటి 22లక్షల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-02) : గడిచిన ఐదేండ్లలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశామని ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ అన్నారు. మండల పరిధి బాటసింగారం, ఇనాంగూడ, లష్కర్‌గూడ, కవాడిపల్లి, తారామతిపేట, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.1కోటి 22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లను జడ్పీటీసీ బింగిదేవదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్ రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీలతో కలిసి ఎంపీపీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మిగతా 2లో

### రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లాలోని

# నాలుగు మండలాల్లో సిసి రోడ్లు

- నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల్లో ఇప్పటికే రూ. 30కోట్ల నిధులతో అభివృద్ధి పనులు
- గత ప్రభుత్వ హాయంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని 7మండలాల్లో అభివృద్ధి కుంటుపడింది
- పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును విస్మరించడంతో పాటు ఈ ప్రాంత సమస్యలను వెలుగెత్తిన నన్ను అవహేళన చేసినందున్నే బిఆర్ఎస్‌ను వీడాను
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతున్నది..సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తా : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన అనతికాలంలోనే తాను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కల్వకుర్తి, వెల్దండ, చారకొండ మండలాల్లో 30కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టగా రంగారెడ్డి జిల్లాలోని మాడ్గుల, ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి 10కోట్ల నిధులు విడుదల చేసినట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మిగతా 2లో

### పంటలు పండించే రైతులు

# దేవుడితో సమానం...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- నవాబుపేట మండలంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణలో పాల్గొన్న కలెక్టర్
- నవాబ్ పేట్ మండలాన్ని వెజిటబుల్ జోన్‌గా ప్రకటించాలని కలెక్టర్‌ను కోరిన వ్యవసాయ రైతులు



నవాబుపేట్,మేజర్‌న్యూస్(జూలై02)ః పంటలు పండించే రైతులు దేవుడితో సమానమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో రైతు భరోసా పథకం పై ఆయన రైతుల నుండి ముఖాముఖి ద్వారా పలు సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఏఏ పంటలను ఎక్కువగా పండిస్తారని, పంటలు పండించే క్రమంలో పలు సమస్యల పైన రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...మన దేశం 70 శాతం వ్యవసాయం పై ఆధారపడి ఉందన్నారు. రైతుల నుండే నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి గ్రామాలను సందర్శింస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు రైతులకు చేరాలన్న సదుద్దేశంతో రైతుల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. కూరగాయ పంటలు పండిస్తున్న రైతుల రవాణా సౌకర్యం లేక సరి అయిన సమయంలో మార్కెట్ కు తరలించలేక పోతున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, రవాణా సౌకర్యం కోసం తన వంతు సహాయం చేస్తానని రైతులకు ఆయన ఇచ్చారు. మిగతా 2లో

# రూ.2 కోట్లతో ఆడిటోరియ భవనం ప్రారంభం

★ ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించుకోండి
★ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 02)ః ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆడిటో రియంను ప్రారంభించిన తర్వాత వృథాగా ఉంచకండి.. వాడుకలోకి తీసుకరవాలని అధికారులకు ఎమ్మెల్యే బుయ్యని మనోహన్ రెడ్డి ఆదేశించారు. తాండూరు మండలం అంతారం గుట్టపైన రూర్బన్ నిధులు రూ.2 కోట్ల తో నిర్మించిన ఆడిటోరియంను మంగళవారం ఆయన ప్రార ంభించారు. ప్రారంభించిన అనంతరం నూతన ఆడిటోరియం భవనంలో కలియతిరిగారు. గదులు, టాయి లెట్ల సౌకర్యాలు, తాగునీటి వసతి గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిం చుకునేందుకు ఆడిటోరియం ప్రారంభించారు. ప్రారంభించిన అనంతరం నూతన ఆడిటోరియం భవనంలో కలియతిరిగారు. గదులు, టాయి లెట్ల సౌకర్యాలు, తాగునీటి వసతి గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ కార్యక్ర మాలు నిర్వహిం చుకునేం దుకు ఆడిటోరియం అనుకులంగా ఉంటుం దన్నారు. ఆడిటోరియంలో సౌకర్యాలకు ఎమ్మెల్యే నిధులు రూ.10 లక్షల వరకు ఇస్తానని హామి ఇచ్చారు. అసరమైతే మండల నిధులను ఉపయోగించి అన్నీ సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీఓ విశ్వప్రసాద్ను కోరారు. ప్రజల అవసరాలను అనుగుణంగా ఉండాలని ఆదేశించారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నీధులైన తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. అందరి సహాకారంతో అభివృద్ధి చేస్తానన్నారు. అందరి సహాకారంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డీసీసీబీ డైరక్టర్ రవిగాడ్, పెద్దేముల్ జడ్పీటీసీ ధారాసింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డె శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణి, ఎంపీటీసీ శాంతు కుమార్, మాజీ సర్పంచు వడ్డె శేఖర్, పంచాయతీ రాజ్ డీఈ వెంక ట్రావ్, ఏఈ నందిని, ఎంపీడీఓ విశ్వప్ర సాద్, అంతారం గ్రామ ప్రత్యేకా ధికారి జీ. విజయేంధర్,ఎంపీఓ రతన్ సింగ్, కార్యదర్శి ఇస్మాయిల్,నాయకులు లొంక నర్సిములు, మహిపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, జగదీస్, జర్నప్ప, రవింధర్, బీజే శ్రీనివాస్లు పాల్గొన్నారు.

# మండలంలో ప్రాణాపాయ విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలి

▶▶ ఆర్కపల్లిలో కమర్షియల్ బ్యాంకు ఏర్పాటుచేసి, మాడ్గుల విజయడైరీని 500 లీటర్ల చిల్లింగ్ కేంద్రంగా మార్చాలి ▶▶ పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మధ్యాహ్నభోజనానికి కనీసంగా ఒక్కోవిద్యార్థికి రూ.15లు విడుదల చేయాలి ▶▶ మంజూరైన బ్రాహ్మణపల్లి, కలకొండ 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు వెంటనే పూర్తిచేయాలి ▶▶ అప్పారెడ్డిపల్లి, కొల్కులపల్లి శివార్లలో హోల్డ్‌లో పెట్టిన భూములకు సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలి : కొల్కులపల్లి ఎంపిటిసి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో భూమిని తాకేలా ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సంబంధితశాఖ అధికారులు వెంటనే సరిచేసేలా చర్యలు చేపట్టాలని కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో ఇటీవల మండలంలోని వివిధ గ్రామాలలో విద్యుద్ఘాతంతో పశువులు మృతిచెందడం జరిగినట్లు ఆయన వివరించారు. ఈమేరకు మాడ్గుల మండలపరిషత్ సమావేశభవనంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా ఆయన మండలంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించారు. ఈసందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలో జాతీయ బ్యాంకు అయిన ఎస్.బి.ఐ ఒక్కటే ఉండగా కొల్కులపల్లి, ఇర్విన్‌లో గ్రామీణ వికాస్ బ్యాంకులున్నట్లు, దీంతో ఖాతాదారులు, మహిళా గ్రూపుల సభ్యురాండ్లు, రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున ఆర్కపల్లి గ్రామంలో కమర్షియల్ బ్యాంకును ఏర్పాటుచేసేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. అదే విధంగా మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి, కొల్కులపల్లి గ్రామాల శివారులో కొన్ని సర్వేనెంబర్లను అధికారులు హోల్డ్‌లో ఉంచడం మూలంగా అర్హులైన పేదరైతులకు ప్రభుత్వం ద్వారా రైతుబంధు, రైతుభీమాతో పాటు బ్యాంకుల నుండి పంట రుణాలు దక్కడం లేదని తెలిపారు. అధికారులు వెంటనే హోల్డ్‌లో పెట్టిన సర్వే నెంబర్లకు సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రంలోని విజయడైరీని 500 లీటర్ల శీతలీకరణ కేంద్రంగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ఒక్కో విద్యార్థికి 7 రూపాయల చొప్పున వంట ఏజెన్సీలకు చెల్లిస్తున్నందున భోజనం నాణ్యతగా ఉండడంలేదని, పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా మధ్యాహ్నభోజన బిల్లులు ఒక్కో విద్యార్థికి కనీసంగా 15రూపాయలకు పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి హాయంలో మంజూరైన బ్రాహ్మణపల్లి, కలకొండ 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రాలను వెంటనే పూర్తిచేసి ఈ ప్రాంత రైతులను ఆదుకునేలా చూడాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. అనంతరం తమ పదవీకాలంలో సహకరించిన మండల అధికారులు, సహచర ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఐదేండ్లలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశాం



**మొదటిపేజీ తరువాయి...** మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశామన్నారు. అన్ని గ్రామాలకు సమానంగా నిధులు కెటాయిస్తూ మండల ప్రగతికి బాటలు వేశామన్నారు. స్థానిక ప్రజా ప్రతనిధుల సహకారంతో గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి తమ వంతు కృషి చేశామన్నారు. గత ప్రభుత్వం నుంచి మండలానికి నిధుల కెటాయింపులో జాప్యం జరిగినప్పటికి అందుబాటులో ఉన్న నిధులతో గ్రామాల్లో డ్రైనేజీ, త్రాగునీటి పైప్‌లైన్లు, సీసీ రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఎప్పటికప్పుడు గ్రామాల సమస్యల పై ప్రణాళిను రూపొందించి ఆ దిశగా అడుగులు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ వినోద, డీఈఈ సయ్యద్ అహ్మద్ అబ్బాస్, ఏఈ సూర్యతేజ, ఎంపీటీసీలు తాటిపల్లి లింగస్వామి, కేశెట్టి వెంకటేశ్, బీమగౌని భాస్కర్ గౌడ్, గ్యాయరల బాల లింగస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ గౌస్ పాషా, మాజీ సర్పంచ్‌లు అంతటి యశోధ ఊషయ్య గౌడ్, చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, మూల మహేష్ గౌడ్, బద్దం స్వరూపవీరస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవులతో నిమిత్తం లేకుండ ప్రజాసేవకు పాటుపడాలి : పాలకవర్గ వీడ్కోలు సమావేశంలో జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): మండల ప్రాదేశికసభ్యులుగా 5యేండ్ల పదవీకాలం ముగుస్తున్న ప్రస్తుత తరుణంలో ఎంపిటిసిలందరు పదవులతో నిమిత్తం లేకుండ ప్రజాసేవకు పాటుపడాలని మాడ్గుల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతున్నదని, కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి పార్టీలకతీతంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి సహకరించాలని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలపరిషత్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్న తరుణంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో స్థానిక సంస్థలకు నిధులు కేటాయించలేదని, మాడ్గుల మండలానికి జిల్లాపరిషత్ ద్వారా 150 కోట్ల జనరల్ ఫండ్‌కు ఒక్క రూపాయి విడుదల కాలేదని, కేవలం 15వ ఆర్థిక సంఘం నిధులతో అనుకున్నంత అభివృద్ధి



చేపట్టలేకపోయినట్లు తెలిపారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి నుండి నాగిల్ల, నాగిల్ల నుండి కొర్రతాండ, కాట్రాంతాండలకు బిటిరోడ్డు అదే విధంగా అప్పారెడ్డిపల్లితో పాటు వివిధ తాండాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించేలా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## రూ.10కోట్లతో రంగారెడ్డి జిల్లాలోని
# నాలుగు మండలాల్లో సిసి రోడ్లు

**మొదటిపేజీ తరువాయి...** గత 5యేండ్ల బిఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో కుంటుపడి సమస్యలు పేరుకుపోయాయని, ఈ ప్రాంత సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించిన నన్ను అవహేళన చేయడమే కాకుండ కల్వకుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టును విస్మరించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన తాను బిఆర్ఎస్‌ను వీడినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల సర్వసభ్యసమావేశం మంగళవారం ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, వైస్ ఎంపిపి కొర్ర శంకర్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మి, పోలె కృష్ణమ్మ, కొప్పుల తిరుపతమ్మ, పాలకూర్ల నారమ్మ, గ్యార వెంకటయ్యలతో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతి కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్‌శాఖ, విద్యాశాఖ, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖతో పాటు రెవెన్యూశాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో విద్యుత్ వైర్లు నేలను తాకేలా ఉన్నట్లు, ఇటీవలే మాడ్గుల , నల్లజెర్వు తదితర గ్రామాలలో ఎద్దులు విద్యుద్ఘాతానికి గురై మృతిచెందినట్లు ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి సమావేశంలో ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి అవసరైన స్థంభాల మంజూరుకు ఎస్.ఇ, సి.ఇలతో మాట్లాడానని, తొందరలోనే 500 విద్యుత్ స్థంభాలు మండలానికి వస్తాయని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల ద్వారా సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని విద్యుత్‌శాఖ ఏఇ శ్రీనివాస్‌రావుకు సూచించారు. అనంతరం పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖపై సమీక్ష నిర్వహిస్తుండగా పకీరతాండ నుండి దొడ్లపహాడ్, అప్పారెడ్డిపల్లి రోడ్డుకు గతంలో నిర్మించిన మట్టిరోడ్డు ఆక్రమణలతో కుచించుకుపోయిందని, ఇదే విషయమై మంగళవారం సూర్య దినపత్రికలో వెలువడిన కధనం జతపర్చి జయరాంతాండ, దుబ్బతాండలకు చెందిన పలువురు నాయకులు జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి ద్వారా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఆయన వెంటనే ఆక్రమణలను తొలగించి ఇబ్బందులు తీర్చేలా చర్యలు చేపట్టాలని పంచాయతిరాజ్ ఏఇ సూర్యవంశీని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని, ప్రజాసమస్యల పరిష్కారంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, వైస్ ఎంపిపి కొర్ర శంకర్‌నాయక్, కొల్కులపల్లి ఎంపిటిసి భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ ఎంపిటిసి ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాడ్గుల ఎంపిటిసిలు పులికంటి లక్ష్మి, కొత్త పాండుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, అవురుపల్లి ఎంపిటిసి పోలె కృష్ణమ్మ, ఇర్విన్ ఎంపిటిసి కొప్పుల తిరుపతమ్మ , నాగిల్ల ఎంపిటిసి పాలకూర్ల నారమ్మ, సుద్ధపల్లి ఎంపిటిసి గ్యార వెంకటయ్య, తహసీల్దార్ సునిల్, ఎంపిడిఓ పద్మావతి, వ్యవసాయాధికారి గౌతమ్, మిషన్‌భగీరథ ఏఇఇ శ్రీనివాస్, సాయిధీరజ్, పిఆర్ ఏఇ సూర్యవంశీ, విద్యుత్‌శాఖ ఏఇ శ్రీనివాస్‌రావు, ఎంఎల్‌ఓ, ఇర్విన్ జడ్‌పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ పర్వతాలు, సిడిపిఓ , ఏఇఓలు, వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి :ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివకుమార్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(జులై 02) : దేశ వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై, నీట్ అవక తవకల పై ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎన్.ఎస్.యు.ఐ, విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయా లని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. శివ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 4వ తేదీన కేజీ టు పీజీ విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని కోరారు. నీట్ పరీక్షలు రాసి, నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని, పీహెచ్డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన నెట్ స్కోర్ విధానాన్ని తప్పనిసరి వెనుక తీసుకోవాలని అన్నారు. టిఐఎస్ఎస్ ముంబై, ఐఐటీ ముంబై నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీలలో స్వేచ్ఛ వ్యక్తీకరణ ప్రజాస్వామ్య అణచివేత చర్యలను ఆపాలని, పాఠశాలల మూసివేతను ఆపేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 4న జరిగే విద్యాసంస్థల బంద్ లో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పంటలు పండించే రైతులు
# దేవుడితో సమానం...



**మొదటిపేజీ తరువాయి...** ★నవాబ్ పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించాలి : వ్యవసాయ రైతులు రైతు భరోసా ను వాస్తవ రైతులకు అందేలా చూడాలని, రైతు భరోసాతో పాటు ఎరువులు, విత్తనాలను సబ్సిడీలో అందించాలని కలెక్టర్ కు విన్నవించారు. నవాబ్ పేట్ మండలాన్ని వెజిటేబుల్ జోన్ గా ప్రకటించి పండించిన పంటలను మార్కెట్ కు తరలించేందుకు వీలుగా రవాణా సౌకర్యం కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ల ద్వారా రైతులకు డ్రిప్, స్ప్రిక్లర్లకు సబ్సిడీలు కల్పించాలని రైతులు కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా సంబంధిత పంటలు వేసేందుకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, జిల్లా సహకార అధికారి ఈశ్వరయ్య, తహసిల్దార్ జయరాం నాయక్, ఎంపీడీవో అనురాధ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో మేడ్చల్ జిల్లా ఎంతో అభివృద్ధి సాధించింది : ఎమ్మెల్యే మల్లారెడ్డి

● ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసినందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను : ఎమ్మెల్యే మల్లారెడ్డి ● జిల్లాకు చేసిన సేవలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని : జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి ● ప్రశాంతంగా ముగిసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ● జిల్లా పరిషత్ సభ్యులకు, ఎంపీపీలకు శాలువలు కప్పి సన్మానం

● పలువురు జడ్పీటీసీ, ఎంపీపీల భావోద్వేగం





మేడ్చల్, మేజర్ న్యూస్( జూలై 2) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్ కార్యాలయంలో చివరి సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అధ్యక్ష తన నిర్వహించిన ఈ సమావేశం మంగళవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ సీఈవో నియోజకవర్గ ంలోని జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు శాఖలపై సమీక్షలు నిర్వహించిన అనంతరం పలువురు జడ్పీటీసీలు మాట్లాడారు. మేడ్చల్ జడ్పీటీసీ అమ్మగారి శైలజవిజయానంద రెడ్డి, శామీర్ పేట మండల జడ్పీటీసీ మహంకాళి అనితలాలయ్య, ఎంపీపీలు వీర్లపల్లి రజితరాజమల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. తాము ఈ స్థానంలో ఉన్నామంటే ప్రజల ఆశీస్సులతోనే ఈ స్థాయిలో ఉన్నామని ఈ కాలంలో ఐదేళ్ల మా పాలనలో అధికారులందరూ సహకరించారని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశంకి ఇదే చివరి రోజు అంటే ఏదోలా ఉందన్నారు. ఐదేళ్లు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమ్మగారి శైలజ విజయానంద రెడ్డి తెలిపారు.

**ఐదేళ్లలో మేడ్చల్ జిల్లా ఎంతో అభివృద్ధి సాధించింది : ఎమ్మెల్యే మల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో 12,749 గ్రామాలు ఉండగా అందులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని 61 గ్రామాలలో నా స్వంత నిధులతో సీసీ రోడ్లు వేయించానని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఐదేళ్లలో మేడ్చల్ జిల్లా ఎంతో అభివృద్ధి సాధించిందని జిల్లాలో జరిగినంత అభివృద్ధి రాష్ట్రంలోని ఏ జిల్లాలో జరగలేదన్నారు. మేడ్చల్ మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు మేడ్చల్ జిల్లాలోని గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉన్నాయని, ప్రతి ఒక్కరి సహకారంతోనే ఈ అభివృద్ధి జరిగిందన్నారు. తనకు ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కిందని ఈ విషయంలో తాను ఎంతో ఆనందంగా ఉన్నానని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పురపాలక సంఘాలన్ని కార్పొరేషన్ లో విలీనం కానున్న దృష్ట్యా ఇదే మనకు చివరి జిల్లా పరిషత్ సమావేశం కానుందని



ఈ ఐదేళ్లలో అందరం కలిసికట్టుగా పని చేశామని గుర్తు చేశారు.**జిల్లాకు చేసిన సేవలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని : జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి**జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా మేడ్చల్ జిల్లాకు చేసిన సేవలు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని తెలిపారు. ఐదేళ్ల కాలంలో అధికారులు ఎంతో సహకరించారని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం సహకారాలు అందించాలని కోరారు. అనంతరం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు జడ్పీటీసీ సభ్యులను, ఎంపీపీలను, ఎమ్మెల్యే మల్లారెడ్డిని, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రా రెడ్డి శాలువా కప్పి మెమోటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# ఏయూలో ముగిసిన 36 గంటల హ్యాకథాన్





ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూలై, 02):
విద్యార్థులు సాంకేతిక మెలకువలను మరింత మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని హెచ్ వై ఎస్ఈఓ జనరల్ సెక్రటరీ రామకృష్ణ లింగిరెడ్డి అన్నారు. ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్సిటీ సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 36 గంటల హ్యాకథాన్ టెక్ హ్యాక్ 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈహ్యాకథాన్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హెచ్వైఎస్ఇఎ జనరల్ సెక్రటరీ రామకృష్ణ లింగిరెడ్డి, ఇన్ఫోసిస్ నివాస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 గంటల పాటు నిరంతరాయంగా శ్రద్ధాసక్తులతో సామాజిక సమస్యల పరిష్కారానికి ఐఓటి, ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రాజెక్టులు రూపొం దించడం అభినందనీయమని కొనియాడారు. భవిష్య త్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలలో పాల్గొని సాంకేతిక మెళుకువలను మెరుగుపర్చుకోవడంతో పాటు ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. 500 మంది విద్యార్థులు 150 టీములుగా రూపొందించి నిర్వహించిన ఈపోటీలో ప్రథమ ఐదు టీములకు నగదు బహుమతి అందజే శారు. ఈకార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్ అనురాగ్ పల్లా, డీన్ విష్ణుమూర్తి, సమన్వయకర్తలు రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బలరాం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# గవర్నర్‌ను కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



గవర్నర్‌కు బొకే అందజేస్తున్న స్పీకర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై02):తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సి.పి.రాధకృష్ణన్‌ను మంగళవారం నగరంలోని రాజ్ భవన్ లో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.స్పీకర్ వెంట తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఉన్నారు.

# నేడు కోటపల్లి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

● స్పీకర్ ప్రసాద్ కుమార్,తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ● మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయణ రెడ్డి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై02):నేడు కోటపల్లి మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణస్వీకారం చేయనుంది. చైర్మన్ గా అంజయ్య,వైస్ చైర్మన్ గా సాయిని నారాయణ్ రెడ్డి ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమం బుగ్గ రామేశ్వరం ఆలయ ప్రాంగాణంలో గల కళ్యాణ మంటపంలో జరగనుందని, ఇట్టి కార్యక్రమానికి స్పీకర్ ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిలు హాజరు కానున్నారు.కావున ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్ష్మాపూర్ సర్వేనెంబర్ లలో రిజిస్ట్రేషన్ ఆపాలి

● ఎంసిపల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డికి వినతి పత్రం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 02) : లక్ష్మాపూర్ గ్రామంలో రెవెన్యూ సర్వేనెంబర్ 661 /12, పాత సర్వే నెంబర్ 120 /22, ఇట్టి సర్వే నెంబర్ భూమిలో ఎలాంటి రిజిస్ట్రేషన్ లు చేయకూడదని మూడు చింతలపల్లి తాసిల్దార్ నరసింహారెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేసిన లక్ష్మాపూర్ గ్రామస్తుడు సింగం రాజు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ నివాసుడైన ఈ సర్వే నెంబర్లు రిసల్ట్ ఫారెస్ట్ నుండి సర్టిఫికెట్ను పొందిన రహీం సాబ్, అబ్దుల్ ఖాదర్ అనే వ్యక్తులకు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఈ గ్రామం నుండి బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో. అక్రమార్కులకు ఇదే అనుగ తీసుకొని ఇట్టి భూమిని సర్వే నెంబరు ఒకచోట, భూమి మరోచోట చూపిస్తూ బ్జాదారులు భూమిని రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. కొందరు బడా బాబులతో కలిసి రాజకీయ అండ దండాలతో కబ్జా చేసి, భూమిని జిస్ట్రేషన్ చేస్తున్నారని ఇట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయకూడదని సింగం రాజు ఎంసిపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఇట్టి సర్వే నెంబర్లు అక్కడ ఉన్నవారికి పాస్ పుస్తకాలు రాకపోవడం, ఆన్లైన్లో ఎన్నోసార్లు అర్జీ పెట్టుకున్న ఫలితం లేకపోవడంతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినప్పటికీ ఆలస్యం అవడంతో అక్రమార్కులు ఇస్తారాజ్యంగా ఇట్టి భూమిలో రిజిస్ట్రేషన్స్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు తక్షణమే ఇలాంటి వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

# వ్యవసాయం చేస్తున్న రైతులకే రైతు బంధు అమలు చేయాలి : రైతులు

## బాటసింగారం రైతు సేవా సహకార సంఘంలో రైతు బంధు పథకం అమలు పై ప్రత్యేక సమావేశం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-02) : ప్రభుత్వ ఆదేశాల మేరకు బాటిసింగారం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు బంధు పథకం అమలు తీరు పై చైర్మన్ చేగూరి భరత్ అధ్యక్షతన ప్రత్యేక బహుజన సమావేశం నిర్వహించారు. రైతు బంధు పథకం అమలు నిరుపయోగం కాకుండా ప్రభుత్వం అర్హులైన రైతులకే అందేలా చూడాలని సమావేశంలో పలువురు రైతులు తెలిపారు. వ్యవసాయం చేయకుండా నిరుపయోగంగా ఉన్న భూములకు, పోడు భూములకు, పోరంబోకు భూములకు రైతు బంధును అందజేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బడ్జెట్ సమస్య తలెత్తదని రైతులు సూచించారు. ముఖ్యంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే రైతు బంధు అందించాలని తెలిపారు. వ్యవసాయం చేస్తున్న నిజమైన రైతులను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి వారికి మాత్రమే రైతు బంధును అమలు చేస్తే ప్రభుత్వం పై భారం చాలా వరకు తగ్గుతుందని రైతులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. చైర్మన్ చేగూరి భరత్ మాట్లాడుతూ రైతు బంధు పథకంలో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకే రైతుల నుంచి సలహాలు, సూచనలు సేకరించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. రైతులు అందజేసిన అమూల్యమైన సలహాలు, సూచనలు రికార్డు చేసుకొని సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదిస్తారన్నారు. రైతు బంధు అమలులో ప్రభుత్వం పై పడుతున్న భారాన్ని తగ్గించడానికి రైతుల సలహాలు, సూచనలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆడిట్ అధికారి నాగలింగ చారి, అగ్రికల్చర్ ఏడీ వెంకటేశ్వర్లు, సరూర్‌నగర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయ, మండల అగ్రికల్చర్ అధికారి కవిత, డైరెక్టర్లు మొగుళ్ల యాదిరెడ్డి, పగిళ్ల బాల్ రెడ్డి, బిజిలి బాల నరసింహా, గంట శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి జయపాల్ రెడ్డి, మేకల రాములు, కందాడి మహిపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- బీజేవైయం జిల్లా అధ్యక్షులు టి.యాదీష్
- తాహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేవైయం నాయకులు



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( జూలై 02): అధికారంలోని వచ్చి వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని బీజేవైయం జిల్లా అధ్యక్షులు టి. యాదీష్ డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలనే డిమాండ్‌తో మంగళవారం మహేశ్వరం తాహసీల్దార్‌కు మండల బీజేవైయం అధ్యక్షుడు శ్రవణ్ ఆధర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యాదీష్ మాట్లాడుతూ...ప్రభుత్వం నిరుద్యోగుల కలలను కాలరాస్తుందని, నామమాత్రపు పోస్టులు వేస్తూ తమను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. వివిధ శాఖల్లో భారీగా పోస్టులు వేస్తున్నామని చెపుతున్న ప్రభుత్వం గ్రూప్ 2,3 పోస్టులను అదనంగా పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 లో ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలిపై చేయలన్నారు. గ్రూప్-2,3 నోటిఫికేషన్లలో అదనంగా పెంచాలన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పొడిగించి నూతన తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కెటాయించాలని కోరారు. నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చకుంటే రాష్ట్రంలో బీజేవైయం ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బసవ రఘు గౌడ్,మహేష్, సుదర్శన్, దేవేందర్ నాయక్,బుర్ర సాయిలు, శివ ప్రకాష్, ప్రకాష్ వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తా

## మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 02) : నార్సింగి మున్సిపాలిటీలో అన్ని మున్సిపాలిటీల అభివృద్ధికి అధికారులను సమన్వయం చేసుకొని పని చేస్తున్నామని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు ఖానాపూర్‌లో స్థానిక కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీదిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలే కాకుండా స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించామన్నారు. అందులో భాగంగా స్కూల్ కంపౌండ్‌వాల్, బాత్‌రూంలు, అంగన్‌వాడీ స్కూల్, కమ్యూనిటీ హాల్, బుల్కాపూర్ నాలా, పారిశుద్ధ్య పనుల తనిఖీలు న్విహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, వార్డు అధికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

## నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 02) : నార్సింగి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులను అడ్డుకునేందుకు తమ వంతుగా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలో సీజనల్ వ్యాధులపై రూరల్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అన్ని ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా సత్వరమే తమకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ, పిహెచ్‌ఎన్, ఎంపీహెచ్‌ఓ, సూపర్‌వైజర్లు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సెంటర్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారిన ఎమ్మెల్యే

## -చేవెళ్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలి : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం





చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) : అక్రమంగా సంపాదించిన ఆస్తులను కాపాడుకునేందుకు ఎమ్మెల్యే కాలె యాదయ్య అధికార పార్టీలో చేరారని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం మండిపడ్డారు. మంగళవారం చేవెళ్లలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎమ్మెల్యే కాలె యాదయ్యలాంటి మోసగాళ్లను చేవెళ్ల నియోజకవర్గంలో ఏ ఊరికి రానివొద్దని, ఎక్కడ తిరగానివద్దని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కార్యకర్తలను వదిలి అధికార పార్టీలో చేరడం యాదయ్యకు కొత్తేమి కాదన్నారు. మొన్నటి వరకు మాజీ సీఎం కేసీఆర్ కాలు మొక్కిన యాదయ్య చరిత్ర అని, అధికారం లేకుండా కాలె యాదయ్య ఒక క్షణం కూడా ఉండారని ఎద్దేవా చేశారు. గతంలో కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లోకి వచ్చాడని, ఇప్పుడు బీఆర్ఎస్‌లో గెలిచి అధికార దాహంతో కాంగ్రెస్‌లో యాదయ్య చేరడం సిగ్గుచేటాన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన యాదయ్య చేవెళ్ల ప్రజలకు, ఈ ప్రాంతాభివృద్ధికి చేసిందేమిలేదన్నారు. తన కుటుంబం బాగుంటే సరిపోతుందన్న ధోరణిలో వ్యవహరించారని విమర్శించారు. జిల్లాలో యాదయ్య దళితుల పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి దొంగలను పార్టీలో చేర్చుకుంటే మీరు దొంగలు అవుతారన్నారు. పార్టీ పిరాయింపులకు పాల్పడిన యాదయ్య చేవెళ్ల ప్రజలకు క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శులు వెంకట్‌రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణగౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు సత్యనారాయణ, నాయకులు అంజనేయులు,శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు. గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో అదనపు పోస్టులను పెంచాలి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ పిలుపు మేరకు మండల అధ్యక్షులు పత్తి సత్యనారాయణ అధ్యక్షతన నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేపట్టిన ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:100 ప్రకారం క్వాలీపై చేయాలని, 25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని, ప్రస్తుత డీఎస్సీ పరీక్షతేదిలను పోస్ట్‌పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలన్నారు. అని నియమాకాలో మహిళల అభ్యర్థులకు 33శాతం కేటాయించాలన్నారు. జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు.

# ఇండోనేషియాలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 02): మంగళవారం నుండి ఇండోనేషియాలోని జకర్తాలో మూడు రోజులపాటు యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ అఫైర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న మేయర్ల సదస్సులో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండోనేషియా జకర్త గవర్నర్ హిరిబుడి హర్టోనో, సెక్రటరీ జనరల్ ఎకనమిక్ డెవలప్మెంట్ నవీద్ హనీఫ్, భారత్ నుండి ఇండోనేషియా కోఆర్డినేటర్ గా ఉన్న గీతా సబర్వాల్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ డైరెక్టర్ జనరల్ మాజీ ఐఏఎస్ డాక్టర్ జయరాజ్, ఎం పథక్ లను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం సదస్సులో పాల్గొన్నారు.

# నేడు కందకట్ల సిద్దురెడ్డి ఆద్వర్యంలో మెగా జాబ్‌మేళా



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 2) : శంషాబాద్‌కి చెందిన సామాజిక వేత్త కందకట్ల సిద్దిరెడ్డి ఆద్వర్యంలో నిరుధ్యోగులకు ఉధ్యోగాలు కల్పించే సంకల్పంతో నిరుధ్యోగ యువతకు అండగా నిలిచే నేపథ్యంలో నేడు జూలై 03 నాడు మెమిదీపట్నంలోని పిల్లర్ నెంబరు 67 కింగ్స్ పాలేస్ ఫంక్షన్ హాల్‌ల్లో మెగా జాబ్ మేలాని నిర్వహిస్తున్నారు. ఇందులో నిరుధ్యోగ యువత భారీగా పాల్గొని తప ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో నిలదొక్కుకోవాలని కందకట్ల సిద్దురెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● జడ్పీ సీఈఓ ఎం.సుధీర్



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ సుధీర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై02)ః జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జడ్పీ సీఈఓ ఎం.సుధీర్ తెలిపారు. మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్ సాధికారత శాఖ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాయంలోని సమావేశమందిరంలో అంతర్జాతీయ మాదక దవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు.కార్యక్రమంలో వాల్‌పోస్టర్ రిలిజ్ చేసి ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు వికారాబాద్ పట్టణంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుంచి జగ్జీవన్ రావ్ చౌరస్తా వరకు విద్యార్థులు,అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మాదక ద్రవ్యాలు అనేవి తాత్కాలిక సుఖాల కోసం ఉపయోగపడతాయని, వీటి అలవాటు వల్ల మనుషుల యొక్క ఆరోగ్యం శారీరకంగా మానసికంగా బలహీనపడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటారని తెలిపారు.కాబట్టి విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలు వినియోగించద్దని ఆయన తెలిపారు.జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....వికారాబాద్ జిల్లాలో మాదక ద్రవ్యాలలో గంజాయిని పట్టుకున్నామని వారికి తగిన శిక్షలు పడ్డాయని తెలిపారు.కాబట్టి ఇటువంటి మాదకదవ్యాలు వినియోగించవద్దని,అవి శరీరానికి మనసుకు ప్రమాదకరమని ఆయన పేర్కోన్నారు.జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారిని ఏ.వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ....మాదకద్రవ్యాలు వాడటం వల్ల మనిషి బలహీన పడతారని వికారాబాద్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా చేయాలని అన్నారు.డిప్యూటీ డిఎంహెచ్ఓ జీవరాజ్ మాట్లాడుతూ.... మత్తు పదార్థాలు వాడడం వల్ల మనిషి శారీరకంగా మానసికంగా నాశనమవుతాడని దానికి చికిత్స ఇచ్చిన కోలుకునే అవకాశాలు తక్కువ అని దానికి నివారణే ముఖ్యమని తెలిపారు.బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ వెంకటేష్ మాట్లాడుతూ...మాదక ద్రవ్యాలు అనగా, గంజాయి, హెరాయిన్ , కొకైన్ మత్తు పదార్థాలు, ఇంజక్షన్లు, వైట్నర్స్, ఉన్నాయని యువత ఈ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను కిక్కు కోసం నాశనం చేసుకుంటున్నారని వీటితో ఎటువంటి ఉపయోగం లేదని యువత అందరూ మత్తు పదార్థాలు వాడొద్దని ప్రతి సంవత్సరం జూన్ జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా కు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఆఫీసర్ జయసుధ, తాండూర్ దవ్ వచ్చింద సంస్థ సభ్యులు శ్రీనివాసులు, సంజీవయ్య, పోలీస్ అధికారులు, డి సి పి యు ఇంచార్జ్ శ్రీకాంత్, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మిరుపూరు వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్, మహిళా సాధికారత కేంద్రం బృందం, చైల్డ్ లైన్ టీం, డి సి పి ఓ టీం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం.

# ఇంటర్మీడియట్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రిన్సిపాల్స్ ప్రణాళిక బద్దంగా కృషి చేయాలి

● జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎన్.శంకర్ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి శంకర్ నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై02)ః ఇంటర్మీడియట్ పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రిన్సిపాల్స్ ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ఆయన జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థుల సమగ్రాభివృద్ధి ద్వారానే లక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుందని అన్నారు.ప్రతి విద్యార్థి తెలుగు అకాడమీ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని అన్నారు. అకాడమీ పుస్తకాలు చదివే విద్యార్థులే పోటీ పరీక్షలలో రాణిస్తారని అన్నారు. బ్యాక్ లాగ్ సబ్జెక్టులు ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించాలని అన్నారు. వార్షిక పరీక్షల ఫలితాలను కళాశాలల వారీగా సమీక్షించి పలు సూచనలు చేసారు. విద్యార్థులకు ఎప్ సెట్, ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసినప్పుడే వారు భవిష్యత్తులో రాణిస్తారని అన్నారు. ఈ సమావేశం లో ప్రిన్సిపాళ్ళు తమ కళాశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా ఇంటర్ విద్యాధికారికి వివరించారు. ఈ సమావేశం లో ప్రిన్సిపాళ్ళు రాజ్ మోహన్, చెన్నయ్య, నర్సింహా రెడ్డి, కుమార స్వామి, శోభా రాణి, సురేశ్వర స్వామి, మంజుల, నర్సిములు కార్యాలయ సిబ్బంది వినోద్, సలీమా బేగం ఇందిరమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి

●బీజేవైఎం మండల అధ్యక్షుడు దగ్గుల శ్రీహరి గౌడ్

●నిరుద్యోగ సమస్యలపై ఎంఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

నవాబ్‌పేట్,మేజర్‌న్యూస్ (జూలై02):రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు దగ్గుల శ్రీహరి గౌడ్ తెలిపారు.మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గ్రూప్ వన్ ప్రిలిమ్స్‌లో 100 ప్రకారం క్వాలిఫై చేయాలన్నారు.గ్రూప్2, గ్రూప్-3 నోటిఫికేషన్ లలో అదనంగా పోస్టులను పెంచాలని తెలిపారు.25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి ఆయన పేర్కోన్నారు.అన్ని నియామకాలలో మహిళ అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలని,జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలన్నారు.పోలీస్ కానిస్టేబుల్ నియామకాల అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో నంబర్ 46ను వెంటనే రద్దు చేయాలి ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ వి.హనుమంత, ఐటీ సెల్ కన్వీనర్ హనుమంత్, మండల ప్రధాన కార్యదర్శులు శివచందర్ రెడ్డి, శివకుమార్ యాదవ్, ప్రభాకర్ చారి, ఉపాధ్యక్షులు శివప్రసాద్ గౌడ్, కరుణాకర్, కార్యదర్శులు హరికృష్ణ, సుదర్శన్, మరియు బీజేవైఎం నాయకులు నితీష్ గౌడ్, మురళి, సంపత్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 2): రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు రైతుల నుంచి అభిప్రాయాల సేకరణలో భాగంగా పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త అధ్యక్షతన రైతులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, వ్యవసాయ శాఖ కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుట్టలు, కొండలు, వెంచర్‌లు వ్యవసాయేతర భూములకు రైతు బంధు ఇచ్చారన్న ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వారి సూచనలు, సలహాల మేరకే పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఈవోలు సుమ, రాజు, నాయకులు బస్వరాజ్, జయతీర్థచారి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు, పీఏసీఎస్ డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

# సాగు భూమికే రైతు భరోసా ఇవ్వాలి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 02)ః మండలం లోని పిఏసిఎస్ కార్యాలయంలో రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఏడి శంకర్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల రైతుల నుండి అభిప్రాయాలను సేకరించారు. రైతులు సాగు చేసే భూములకే రైతు భరోసా పథకం ఇవ్వాలని అన్నారు. సుమారు 10 ఎకరాల వరకు రైతు భరోసా పథకం అందించాలని రైతులు కోరారు. అనంతరం ఏడి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ రైతుల నుంచి స్వీకరించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళానునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, పిఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్ రెడ్డి, ఏవో లావణ్య, మాజీ ఎంపిపి నర్సింగ్ బాను, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, మాజీ ఎంపిపి విజయ్ కుమార్ అనంతయ్య, ఏఈవోలు మాజీ సర్పంచ్ నర్సప్ప వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ఏర్పాటుకు సహకరించాలి

● సర్వే నెం.19లో గల రైతులతో ఆర్డీవో సమావేశం




తహసీల్దార్ కార్యాలయంలో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాస్‌రావు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 1): మెడికల్ కళాశాల ఏర్పాటులో భాగంగా భూ సేకరణకు రైతులు సహకరించాలని తాండూర్ ఆర్డీవో శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అప్పాయిపల్లి శివారులోని సర్వే నెం.19లో గల అసైన్డ్ రైతులతో ఆర్డీవో శ్రీనివాస్‌రావు, కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ ఆథారిటీ ప్రత్యేక అధికారి కె.వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ సమావేశం నిర్వహించారు. సర్వే నెం.19లో గల భూ నిర్వాసితులకు ఎకరాకు రూ.10 లక్షలు పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు ఇంటి నిర్మాణం కోసం వంద గజాల స్థలాన్ని కేటాయిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటులో భాగంగా చేపడుతున్న భూ సేకరణలో ఇప్పటికే పలుమార్లు రైతులతో చర్చలు జరపగా సమస్య కొలిక్కి వచ్చినట్లు అధికారులు తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండల పరిషత్ పాలకవర్గానికి ఘన సత్కారం







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 02): మాడ్గుల మండల పరిషత్ పాలకవర్గ పదవీకాలం ఈనెల 4తో ముగియనున్న నేపథ్యంలో మంగళవారం పాలకవర్గానికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ సమావేశభవనంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్, టిపిసిసి అధికారప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, వైస్ ఎంపిపి కొర్ర శంకర్‌నాయక్, కొల్కులపల్లి ఎంపిటిసి భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ ఎంపిటిసి ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, మాడ్గుల ఎంపిటిసిలు పులికంటి లక్ష్మి, కొత్త పాండుగౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, అవురుపల్లి ఎంపిటిసి పోలె కృష్ణమ్మ, ఇర్విన్ ఎంపిటిసి కొప్పుల తిరుపతమ్మ , నాగిల్ల ఎంపిటిసి పాలకూర్ల నారమ్మ, సుద్ధపల్లి ఎంపిటిసి గ్యార వెంకటయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అదే విధంగా ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్‌లను డిసిసి ఉపాధ్యక్షులు, సుద్ధపల్లి తాజా మాజీ సర్పంచ్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ యాచారపు బిక్కుగౌడ్, బ్రాహ్మణపల్లి తాజా మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కలకొండ తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, ఇర్విన్ మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌ప్రజాపతి, కనగంటి కొండల్‌రెడ్డి, ఏర్పుల బిక్కయ్య, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెపల్లి నవీన్‌గౌడ్‌లు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు భాస్కర్ తదితరులు ఎంపిపి పద్మారెడ్డి, ఎంపిటిసిలు భట్టు కిషన్‌రెడ్డి, కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మి, పోలె కృష్ణమ్మ, పాలకూర్ల నారమ్మ, మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డిలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదే విధంగా ఎంపిపి గౌరవరం పద్మారెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్‌లు మండలంలో వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న 12మంది పాత్రికేయులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేతలకు ప్రభుత్వం అండగా ఉండాలి

**చేనేత కార్పొరేషన్ చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ ను నియమించాలి   మంత్రి పొన్నంకు తెలంగాణ కాంగ్రెస్ పద్మశాలి చేనేతల వినతి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 02):తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీ చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండి, ఆదుకోవాలని అన్నారు తెలంగాణ కాంగ్రెస్ పద్మశాలి చేనేత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. మంగళవారం నాడు తెలంగాణ రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి చేనేత శాలువాతో సత్కరించారు.తెలంగాణలో పద్మశాలి చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే చేనేత కార్పొరేషన్ చైర్మన్ గా పద్మశాలి చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్ ను నియమించాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.మానవాళికి వస్త్రాన్ని అందించి నాగరికతను నేర్పిన పద్మశాలి చేనేత కష్టాలు, కన్నీళ్లు కలబోత అయ్యిందన్నారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత రెండో స్థానాన్ని ఆక్రమించిన నేతన్న, తెలంగాణలో సక్రమంగా పనులు లేక, కనీస వేతనాలు లేక, కాలానుగుణంగా అనేక మార్పులు వచ్చిన తమ ఆకలి తీర్చుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి చేనేతలకు అండగా ఉండి, సరైన పథకాలు,రుణాలు అందించి ఆదు కోవాల న్నారు.నాడు అన్ని విధాలుగాపద్మశాలి చేనేతలకు చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి గూడూరు శ్రీనివాస్ నేత అన్ని విధాలుగా అండగా ఉంటున్నారని, అలాంటి వ్యక్తికి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్ నేత, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్ నేత, తెలంగాణ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి కోణంపెట నరసింహ రావు నేత, తెలంగాణ చేనేత భాగం ప్రధాన కార్యదర్శి భోగ్గ జగదీష్ నేత, సంగారెడ్డి అధ్యక్షులు బాలే ప్రవీణ్ నేత, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎలే నరేందర్, బొడ్డు శివ నేత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడండి... రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కి బాలాపూర్ గ్రామస్తుల వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 02): బాలపూర్ గ్రామస్తులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కీ వినతి పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో నున్న 74వ సర్వే నెంబర్ లో ఉన్న 2.5 ఎకరాల భూమిని సింగిరెడ్డి జైహింద్ రెడ్డి ఆయన సోదరులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేయగా అప్పటి మండల రెవెన్యూ అధికారి అడ్డుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం వచ్చిన మండల రెవెన్యూ అధికారులు ఆ భూమిలో అది ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో మండల రెవెన్యూ అధికారిగా పనిచేసిన శ్రీనివాసరెడ్డి ఆ భూమిని సర్వే చేయించారని అది ప్రభుత్వ భూమి అని చెప్పడంతో ఎలాంటి కబ్జాలు జరగలేదని బాలపూర్ గ్రామస్తులు తెలిపారు. అనంతరం రాత్రి వేళలో అక్కడ ఉన్న ప్రభుత్వ బోర్డును తొలగించి 2021లో ఆక్రమించడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారని ఇప్పుడు ప్రహరీ గోడలు కూడా



తొలగించి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రస్తుత ఎమ్మార్వో కు చెప్పగా ఆమె పట్టించుకోవడం లేదని దీనితో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్నట్లు బాలాపూర్ గ్రామస్తులు తెలిపారు. కబ్జా కాకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కాపాడని యెడల బాలాపూర్ గ్రామస్తులందరూ ధర్నాతో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్ బి ఆర్ఎస్ ఉపాధ్యక్షుడు తిమ్మిన గిరీష్,ఎమ్మార్పీఎస్ బొర్ర రవి, గ్రామస్తులు పి. ఉమేష్, జి. వెంకటేష్, కే. రాజేందర్, కె.శ్రీధర్,కొప్పుల రాజు,జి. చందు, అజయ్, చిన్న, ఈ. కిష్టయ్య, ఈ. యాదయ్య, ఆంజనేయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి శాయశక్తులా కృషి

**– కడ్తాల్ మండలంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన జడ్పిటిసి దశరథ్ నాయక్**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 02):గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తూ శాయశక్తులా కృషిచేస్తున్నట్లు కడ్తాల్ జడ్పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ మండలం సాలార్‌పూర్ గ్రామపంచాయతీలో జిల్లాపరిషత్ నిధుల నుండి 5లక్షల రూపాయలతో చేపట్టే సిసి రోడ్డు నిర్మాణపనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలు, తాండాలలో ప్రజలకు మౌళిక వసతులు సమకూరినప్పుడే దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి జరుగుతుందని, గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కడ్తాల్ మండల పరిధిలోని అనేక గ్రామాలకు సిసి రోడ్లను మంజూరు చేయగా తాగునీటి సదుపాయం, వీధిలైట్లు ఏర్పాటుచేయించడంలో తనవంతు సహకారం అందించినట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం తండాలు, గ్రామాలలో మిగిలిఉన్న అభివృద్ధి పనులు, సిసి రోడ్లను పూర్తిచేసేలా కృషిచేయాలని కోరారు.అనంతరం ఎంపిటిసి ప్రియా రమేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలి పంతు, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ వార్డ్ సభ్యులు బాబా ధౌర్య నాయకులు కుమార్, రాజు, అంజయ్య, జైపాల్, గోపాల్ , అనిల్, శ్రీరాములు, శ్రీను, రమేష్, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయం మేరకే రైతుభరోసా

**–డీసీవో దాత్రిదేవి   –రైతులు ఇచ్చిన సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం**

**–సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి**



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 2) ః రైతుల అభిప్రాయం మేరకే రైతుభరోసా పథకం ముందుకు సాగుతుందని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ సహకార సంఘం అధికారి దాత్రిదేవి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల సహకార సంఘం కార్యాలయంలో సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత రైతుభరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈసభకు రంగారెడ్డి జిల్లా వ్యవసాయ శాఖ సహకార సంఘం అధికారి దాత్రిదేవి హాజరయ్యారు. సంఘంలోని రైతులంతా సలహాలు,సూచనలు ప్రభుత్వానికి పంపించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. రైతుల అభిప్రాయం మేరకే రైతుభరోసా పథకం ముందుకు సాగుతుందని, అందుకు ప్రభుత్వం అభిప్రాయసేకరణకు శ్రీకారం చుట్టిందన్నారు. రైతుభరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం అభిప్రాయ సేకరణ చేపడుతుందన్నారు. రైతుభరోసా పథకం 5ఎకరాలు, 10ఎకరాలు, అందరి రైతులకు ఇవ్వాలనే విషయాన్ని రైతులు తమ సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.... ముడిమ్యాల సహకార సంఘంలో నిర్వహించిన రైతుభరోసా కార్యక్రమానికి 200 మంది రైతులు పాల్గొన్నారని, వీరిలో 150మంది 10ఎకరాల సాగుభూమికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని, 50మంది 5ఎకరాల సాగుభూమికి పరిమితి లేకుండా అందరికి ఇవ్వాలని తెల్పడం జరిగిందన్నారు. కౌలు రైతులకు, సబ్సిడిలు, డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లు ఇవ్వాలని సలహాలు, సూచనలు అందించారు. రైతులు అందించిన సలహాలు, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆడిటర్ నర్సింహ్మారావు, ఉస్మాన్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్, డైరెక్టర్లు పడాల రాములు, లక్ష్మయ్య, ప్రవీణ్‌రెడ్డి, మాధవరెడ్డి, రాఘవ్‌రెడ్డి, నరేందర్, శివరాజ్, ఉపేందర్‌సింగ్, అరుణమ్మ, బాలమ్మ, సీఈవో భారత్‌కుమార్, సోసైటి మాజీ అధ్యక్షులు బల్వంత్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల వ్యవసాయాధికారి తులసీ, ఏఈవో వరుణ్ తదితరులు ఉన్నారు.



# కార్మికుల కోర్కెల దినాన్ని పాటించండి

- జూలై 10న, జిల్లా, మండల పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నాలను జయప్రదం చేయండి
- ఎం.రేవతి కళ్యాణి, జాయింట్ సెక్రటరీ – సిఐటీయు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కమిటి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జులై 02): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడ పి.హెచ్.సి.లో జరిగిన తెలంగాణా ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి సమావేశం లో మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత పదేళ్ళుగా సాగించిన సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు మళ్ళీ ఉవ్విళ్ళూరుతున్నదని,ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 4 లేబర్ కోడ్లను అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నదని, ఈఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరిమానాను భారీగా తగ్గించిందని పేర్కొన్నారు.. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకొని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉందని అన్నారు. కేంద్రం బిజెపి విధానాలను నివారించి, కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉధృతం చేయాలని సిఐటియు అఖిల భారత కమిటీ నిర్ణయించిందని అన్నారు. దేశవ్యాప్తంగా 2024 జూలై 10న కార్మికుల కోర్కెల దినం పాటించాలని పిలుపునిచ్చిందని, అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూలై 10న జిల్లా, మండల, పారిశ్రామిక కేంద్రాల్లో జరిగే ధర్నాల్లో కార్మికవర్గమంతా పాల్గొనాలని సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, వారు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే"కార్మికుల కోర్కెల దినం జూలై 10న జరిగే ధర్నాల్లో జిల్లా కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# ద్విచక్ర వాహనంతో చెట్టును ఢీ కొని యువకుడు మృతి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 02): మార్గమధ్యలో చెట్టును ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్‌పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... ఎర్రవల్లి గ్రామానికి చెందిన సొప్పరి తరుణ్ కుమార్ తండ్రి సుధర్శన్ (21) సోమవారం వికారాబాద్‌కు వచ్చి పని పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో తన స్నేహితుడిని గ్రామంలో దింపి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మద్యలో, తాను నడుపుతున్న ఎఫ్‌జడ్ టిఎస్ 07 ఈఏ 9898 గల ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించాడు. తరుణ్ విగత జీవుడిగా పడి ఉన్న ప్రదేశాని పులుమద్ది గ్రామస్తులు గమనించి మృతుని తండ్రికి సమాచారం ఇచ్చారు. దీంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. మృతుని తండ్రి సుదర్శన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నాగరాజు పేర్కొన్నారు.

# ప్రభుత్వాలు నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుంది

- ప్రభుత్వ విధానాలకు నిరసనగా బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష



తాసిల్దార్ మురళీధర్ కు వినతిపత్రం ఇస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్లమేజర్ న్యూస్ (జూలై 02): నీళ్ళు నిధులునియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. బిజెపి పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిరుద్యోగుల సమస్యలపై తాసిల్దార్ మురళీధర్ కువినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ గతబిఆర్ఎస్ ప్రభుత్వం నిరు ద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లు గానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందనిఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత నిరుద్యోగుల తరపున బీజేవైఎం పోరాటాలు చేస్తూనే ఉంది. అయిన ప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది.నిరుద్యోగ సమస్యలను స్థానిక తాసిల్దార్ జిల్లాకలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తారు.ఈకార్యక్రమంలోమహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి మ్యాకలయాదయ్య,జిల్లా కార్యవర్గసభ్యులుగాదె మహిపాల్ ముదిరాజ్, రాష్ట్ర కౌన్సిల్ కాటన్ పల్లి అంజిలయ్య,దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, దోమ మండల పార్టీ అధ్యక్షులు అనంతయ్య, మండల ప్రధాన కార్యదర్శులుసిహెచ్ హనుమంతు, పాశం నరసింహారెడ్డి, గుడాల వెంకటేష్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వార్ల ప్రవీణ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మహేష్, మండల ఉపాధ్యక్షులు జుట్టు వెంకటరెడ్డి,పెరమళ్ళ వెంకటేష్, మండల కార్యదర్శి చెల్లాపూర్ అంజి, హనుమంతు,బూత్ అధ్యక్షులు పోశయ్య, చెల్లాపూర్ పుట్టపాటి ఆంజనేయులు,బొయికాడి వెంకటేష్,బీరప్ప, శ్రీశైలం,చెన్నయ్యతదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల లో ప్రవేశాల కోసం ర్యాలీ




బొంరాస్ పేట, మేజర్ న్యూస్ (జులై 2): బొంరాస్ పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, అధ్యాపకులు జెడ్పిహెచ్‌ఎస్ హెచ్ ఎం కలిసి విద్యార్థుల అడ్మిషన్ల కోసం ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదే విధంగా కళాశాలకు రెండు కొత్త గ్రూపులు ఎంఎల్టి, ఎం పీ హెచ్ డబ్ల్యూ రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే తరగతులు ప్రారభించునున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# విద్యార్థులకు బాధ్యత స్వచ్ఛంద సంస్థ చేయూత



విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, వాటర్ క్యాన్‌లు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 2): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బాధ్యత స్వచ్ఛంద సంస్థ చేయూతను అందిస్తుంది. సేవా కార్యక్రమాల్లో భాగంగా
మంగళవారం కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, వాటర్ క్యాన్‌లు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాధ్యత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మురారి వశిష్ట, శివకమార్‌గుప్త, జోషికిట్టుస్వామి, నాగేందర్, లక్ష్మీనారాయణజోషి, ఆనంద్‌కుమార్ లాహోటీ, కటకం వెంకటేశ్, వేణు, ఉపాధ్యాయులు, పాత్రికేయులు టి.పకీరప్ప, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడి అనేక సమస్యలను పరిష్కరించాను

- పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది



మూడు చింతలపల్లి జడ్పీటీసీ మాట్లాడుతున్న సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జులై 2) : పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అందుకోసం పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, మూడుచింతలపల్లి జడ్పీటీసీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ సభ్యుల వీడుకోలు సభలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మూడుచింతలపల్లి మండల తొలి జడ్పీటీసీగా తాను గెలిచానని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడి పలు సమస్యల పరిష్కారానికి కృషి చేశానని గుర్తు చేశారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. జిల్లా పరిషత్ లలో నిధుల లేమితో సతమతమవుతున్నాయని తెలిపారు. ఆర్థికంగా బలపడితేనే జిల్లా పరిషత్ లు స్వతంత్ర నిర్ణయాలు తీసుకుని గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అభివృద్ధి చేయడం సాధ్యం అవుతుందన్నారు. అన్ని ప్రభుత్వాలు నిధులను ఎప్పటికప్పుడు అందిస్తే గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో గ్రామీణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు కార్యాచరణ చేపడుతున్నారని తెలిపారు.

# పొలంలో పడిపోయిన విద్యుత్ స్తంభం



సమస్యను ఎమ్మెల్యేకు వివరిస్తున్న దృశ్యం

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జులై 02): మండల పరిధిలోని అంతారం అనుబంధ గ్రామం దస్తగిరిపేట్లో వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంబం పడిపోయింది. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుంచి పొలాలకు విద్యుత్ సరఫరా కొనసాగుతోంది. గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ స్తంభం ప్రమాదవశాత్తు పడిపోయింది. విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం గ్రామ శివారులోని ఓ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి ఎంపిటీసీ శాంతుతో కలిసి రైతులు విన్నవించుకున్నారు.

# ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మాణం పై తహసిల్దార్ కు ఫిర్యాదు

ఘట్కేసర్, మేజర్ న్యూస్(జులై, 02):ప్రభుత్వ స్థలంలో నిర్మాణంపై నాయకులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఔషపూర్ గ్రామం సర్వేనెంబర్ 348 లో 28 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించి కబ్జాకు యత్నిస్తున్నారని, గతంలోనే ప్రహరి నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు కూల్చివేయగా తిరిగి నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో తెలిపారు. వెంటనే కూల్చివేసి స్థలాన్ని కాపాడాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ ఘట్కేసర్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎలుసాని ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి కొట్టి గోపాల్ రెడ్డి, కడారి రమేష్, కంచర్ల వెంకట్ రెడ్డి, పన్నాల మల్లారెడ్డి, ఊటుకూరి భాను ప్రకాష్, షేక్ సల్మాన్, శ్రీనివాస్ గౌడ్, వీరేశం, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు అత్యావసర సమావేశం

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జులై 02): మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా ఎంపీటీసీల పదవీకాలం ముగిస్తుండడంతో వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని జడ్పీటీసీ ఎంపీటీసీలు మండల కో అప్షన్ మెంబెర్స్ ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.

# అధికారులు జవాబు దారితనంగా వ్యవహరించాలి

● అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీటీసీలను భాగస్వాములను చేయాలి ● కోటపల్లి ప్రాజెక్టుకు 120 కోట్ల తో పునర్వ వైభవం● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



.మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పెద్దేముల్,మేజర్‌న్యూస్(జూలై02)ఃపెద్దేముల్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ అనురాధ అధ్యక్షతన ఎంపిడిఓ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ...... అధికారులు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు జవాబుదారి తనంగా వ్యవహరించాలి అని, ఎంపీటీసీ లను కూడా గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలి, నేను క్రింది స్థాయినుండి వొచ్చిన వ్యక్తిని ఒక జడ్పీటీసీ గా పనిచేసిన కావున ఎంపీటీసీ ల భాదలేంటో నాకు తెలుసు అని, ఎంపీటీసీ ల హక్కుల విషయం లో అసంబ్లీలో మాట్లాడుతాను అని తెలిపారు. మనపక్కనే ఉన్న కోటపల్లి ప్రాజెక్టు కు పూర్వ వైభవం తేవడానికి 120 కోట్ల నిధులు మంజూరు చేయించు కోవడానికి ప్రయత్నం జరుగుతుంది అని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్ సహకారం తో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందాం అని, అభివృద్ధి పనులు జరగాలి అంటే



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పార్టీలకు అతీ థితంగా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తదుపరి నూతనంగా 1కోటి 50 లక్షలతో నిర్మించిన 6 పడకల ఆసుపత్రి ని ప్రారంభించారు,రైతు వేదిక లో కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్ చెక్కులను 48 మంది లబ్ది దారులకు పంపకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దారా సింగ్, వైస్ ఎంపీపీ మధులత, తహసీల్దార్ కిషన్, ఎంపీడీఓ జర్నప్ప, పంచాయతీ రాజ్ డి. ఈ. వెంకట్ రావు. డి ఎం -హెచ్ ఓ పాల్వన్ కుమార్,తహసీల్దార్ కిషన్, డాక్టర్. బుచ్చి బాబు, రాష్ట్ర మహిళా అద్య క్షురాలు శోభమ్మా,డిప్యూటీ తహసీల్దార్ మహేష్,ఆర్ ఐ రాజి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

# శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి స్థానంలోమరో ఉద్యోగిని నియమించండి

● భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా అడిషనల్



కలెక్టర్ కు వినతి

బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 02): బడంగ్పేట్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి నీ బదిలీ చేసి ఆ స్థానంలో మారో ఉద్యోగిని నియమించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి గత పది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నారు. కానీ కొంతమంది రాజకీయ నాయకులు అండదండలతో వేరే దగ్గరికి బదిలీ అయినా కూడా బడంగ్పేట్ కార్పొరేషన్ లోని విధులు నిర్వహిస్తున్నారని బిజేవైఎం నాయకులు ఎగిరిశెట్టి సైదులు ప్రవీణ్ గౌడ్లు కలిసి మంగళవారం రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోకుండా కొంతమంది రాజకీయ నాయకులకు మాత్రమే అనుకూలంగా పనిచేస్తున్నారనివారు తెలిపారు. కాబట్టి అతనిపై తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా యాదగిరి బదిలీ చేసిన స్థానంలో తొందరగా అక్కడ మరో ఉద్యోగిని నియమించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందిని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, ఎగిరి శెట్టి సైదులు, ప్రవీణ్ గౌడు, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై తహసిల్దార్‌కి వినతిపత్రం

దోమ, మేజర్‌న్యూస్ (జులై 02)ః తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని దోమ మండల బీజేవైఎం నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్‌ఓకు వితి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు.
ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున బీజేవైఎం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తుందన్నారు. అయినప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుందని నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల బి జె వై యం,అధ్యక్షుడు బి.శ్రీనివాస్, ఉపాదక్షుడు ప్రకాష్, అనిల్,జనరల్ సెక్రటరీ గణేష్ హరీష్, కోశాధికారి చిన్నబాబన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## తాండూరులో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్గం చేసిన బీజేపీ పార్టీ నేతలు



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 02)ః తాండూరు టౌన్‌లో మంగళవారం బీజేపీ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బిజెపి పార్టీకి చెందిన రాష్ట కార్య వర్గ సభ్యులైన ఉప్పరి రమేష్ కుమార్ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ... రాహుల్ గాంధీ హిందువులకు వ్యతిరేకంగా వారి మనోబావలు దెబ్బతీసే విధంగా మాట్లాడారని ఆయన అన్నారు. హిందువుల ఆచార వ్యవహారాలు దేవుల్లపై ఉన్న నమ్మకాలకు వ్యతిరేకంగా పార్లమెంట్ సాక్షిగా మాట్లాడారని మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతిపక్ష హోదాలో ఉంటూ ఇలా ప్రవర్తించడం సభాబు కాదని అన్నారు. రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నేతలు కృష్ణ ముదిరాజ్, లలిత, మల్లేశం, పాండు, కృష్ణ, కిరణ్, జగదీష్ తదితరులు ఉన్నారు

## లయన్స్ క్లబ్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ కార్యదర్శిగా తాళ్ల అంజయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 02): కందుకూరు లయన్స్ క్లబ్‌కు చెందిన తాళ్ల అంజయ్య 320 ఏ' జిల్లా అడిషనల్ క్యాబినేట్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. జిల్లా మొదటి గవర్నర్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి చేతుల మీదుగా మంగళారం దృవీకరణ పత్రం అందుకున్నారు. గత 18 సంవత్సరాలుగా కందుకూరు లయన్స్ క్లబ్‌లో సేవలు అందిస్తూ జిల్లా స్థాయికి రాణించడం అంజయ్య సేవలు నిదర్శనమని అన్నారు. 2024-25 సంవత్సరానికి గాను ప్రస్తుత గవర్నర్ డాక్టర్ డి.కోటేశ్వరరావు జిల్లా స్థాయిలో అంజయ్య సేవలను వినియోగించుకునేందుకు బాధ్యతలు అప్పగించారని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఇప్పటికే అంజయ్య పబ్లిక్ రిలేషన్ నిర్వహికులుగా, యువత కోసం నూతన క్లబ్ ఏర్పాటులో విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.జిల్లా స్థాయిలో గుర్తింపు రావడం కందుకూరు క్లబ్‌కు వన్నె తెచ్చిందని మహేందర్ కుమార్‌రెడ్డి అన్నారు.

## బీజేఎంసీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ : మేయర్ లతా ప్రేమ్‌గౌడ్



పనులను పరిశీలిస్తున్న మేయర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో రిజర్వాయర్ల సమస్యల సత్వర పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం మూసీలో నిర్మిస్తున్న పైపులైన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ మేయర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగంగా స్థానికంగా ఉన్న రిజర్వాయర్ల అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. గంధంగూడ, బైరాగిగూడలో నిర్మించిన రిజర్వాయర్‌ల సరఫరాను వీలైనంత త్వరగా అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండ బ్ల్యూ అధికారి ఎల్లమయ్య, మెగా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేసేవారికే రైతు బంధు ఇవ్వాలి




- ఫామ్ లాడ్స్, గుట్టలకు రైతు బంధు ఇవ్వకూడదు
- సర్వసభ్య సమావేశంలో రైతుల సూచన
- పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు బంధు సమావేశం
- వర్షాకాలం ఆరంభమైన రైతు బంధు ఎప్పుడిస్తారు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 01): పంట సాగు చేసే రైతులకే ప్రభుత్వం రైతు బంధు ఇవ్వాలని రైతులు అన్నారు. మంగళవారం కందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన, మహేశ్వరం డివిజన్ వ్యవసాయన అధికారి సుజాత ఆధ్వర్యంలో రైతు బంధు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో సంఘం సభ్యులు, పాలక వర్గం, రైతులు సలహాలు, సూచనలు అందించారు. 10 ఎకరాల వరకు రైతు బంధు ఇవ్వాలని, ఎంత సాగు చేస్తే అంతే ఇవ్వాలని రైతులు సూచించారు. మరి కొంత మంది రైతులు 5 నుండి 10 ఎకరాల వరకు రైతు బంధు ఇవ్వాలని, 10 ఎకరాల నుండి 20 ఎకరాలకు ఇవ్వాలని, 2 నుండి 5 ఎకరాలకు ఇవ్వాలని,50 ఎకరాలకు రైతు బంధు అందించాలని సలహాలు అందించారు. కౌలు రైతులకు రైతు బంధు అందించాలని,మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి,సంఘం కార్యవర్గ సభ్యులు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ, గౌర పర్వతాలు, గానుగుపేట అంజమ్మ, గౌర వెంకటేష్, కొరివి యశోద, సత్తినేని వెంకట్రామ్‌రెడ్డి,సాద పాండురంగారెడ్డి, పొట్టి ఆనంద్, ఎంపీటీసీలు కాకి రాములు, బక్క మల్లేష్, తాండ్ర ఇందిరదేవేందర్,మండల వ్యసాయ అధికారి లావణ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, రాణప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పల్స మహేష్ గౌడ్,



మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, దేశం కృష్ణారెడ్డి,గెర్రెంకల యాదయ్య, ఎస్.ప్రతాప్‌రెడ్డి,గొరిగె జంగయ్య,అంజయ్య, ప్రభాకర్, తిరుపతయ్య, జి.రామకృష్ణారెడ్డి, గౌర శ్రీశైలం, జి.సురేందర్‌రెడ్డి, డిల్లి శ్రీధర్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, సంఘం సిబ్బంది, రైతులు సాల్గొన్నారు.

★రైతు బంధు ఎప్పుడు అందిస్తారు: వానాకాలం ప్రారంభమైవుతున్న రైతులకు ప్రభుత్వం అందించే రైతు బంధు ఎప్పటి వరకు అందిస్తారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో సకాలంలో రైతు పెట్టబడి అందించే వారని, ప్రస్తుత ప్రభుత్వం రైతుబంధుపై ఇలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమని అన్నారు.

## ప్రోహెల్త్ క్లీనిక్‌లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు





మణికొండ, మేజర్ న్యూస్(జులై 02): డాక్టర్స్ డే సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని ప్రో హెల్త్ మల్టీ క్లినిక్‌లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రో హెల్త్ క్లీనిక్ మేనేజింగ్ డైరెక్టర్ వీరమళ్ల అజయ్ గౌడ్, డాక్టర్ సందీప్‌రెడ్డి ఆద్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఆరోగ్యమే మహభాగ్యంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ వైద్య రంగానికి ఉన్న విలువను ప్రతి డాక్టర్ ప్రజలకు తెలపాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు ఎలాంటి కష్టం వచ్చిన మేము ఉన్నామంటూ ముందుకు వచ్చి మంచి వైద్యం అందిస్తున్న డాక్టర్స్ అందరికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రో హెల్త్ క్లీనిక్ ఆద్వర్యంలో ఎన్నొ ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి పేదలకు వైద్య చేస్తున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా వైద్య సేలు అందించడంలో మేము ముందున్నామని తెలిపారు. ప్రతి పెషెంట్ ప్రో హెల్త్ క్లీకిక్ వచ్చిన వారు మంచి వైద్యన్ని పోందుతూ ఆనందంగా జీవిస్తున్నారని అన్నారు. కరోనా వైరస్ విజృంభించిన సమయంలో డాక్టర్లు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అనంతరం పెషెంట్స్‌కి ఉచితంగా పండ్లు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రప్రియ, డాక్టర్ మురహారి, డాక్టర్ శైలజ, డాక్టర్ సహత, డాక్టర్ వినూతన, డాక్టర్ సాయి దీప్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవం



- ఎంపీటీసీల సేవలను మర్చిపోలేం
- జీవితం అంత ప్రజాసేవకే అంకితం

యాచారం మేజర్ న్యూస్ ( జులై 02): ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసిన సందర్భంగా మండల పరిషత్ పాలకవర్గానికి ఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవాన్ని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అధ్యక్షతనతో ఘనంగా నిర్వహించారు. మంగళవారం అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు కోర్ర జ్యోతి, ఈదలకంటి లక్ష్మీపతి గౌడ్, బాబు, తాండ్ర లక్ష్మమ్మ, ఇస్రాత్ బేగం ను మండల ఎంపీడీవో తో పాటు పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన ఎంపీడీవో గా యాచారం మండలానికి సేవలందించిన విజయలక్ష్మిని పంచాయతీ కార్యదర్శులతో పాటు ప్రజా ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. ఎంపీపీ సుకన్య ఫోటోతో , ఎంపీటీసీ ఫోటో షీల్డ్ ఆకర్షణగా నిలిచింది. ఎంపిటిసిలు మాట్లాడుతూ... ఐదు సంవత్సరాలు పదవి కాలం లో నిధులు లేక గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయామని అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినా నిత్యం ప్రజలలో ఉండే మా సొంత ఖర్చులతో గ్రామ ప్రజలకు తోడుగా ఉన్నామని చెప్పారు. ఎంపిటిసి పదవులు ప్రభుత్వం రద్దు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

ఐదు సంవత్సరాలలో పనిచేసిన దినాలను, అధికారులతో సమన్వయం చేసుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రజా సమస్యల పైన అధికారులతో దురుసుగా మాట్లాడినప్పుడు అది ప్రజల కోసమేనని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, బిజెపి ఎంపీపీగా ఎన్నుకున్నామని తెలిపారు. పార్టీలు వేరైనా సొంత అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి మండల ప్రజలకు పరిపాలన చేశామని సంతృప్తి చెందారు. మండలంలో ఎంపీపీ సేవలు మరువలేము. ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ అధికారులను కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ్ర రవీందర్, అరవింద నాయక్, మూడేడ్ల వెంకటరెడ్డి, పగడాల శ్రీశైలం, తాసిల్దార్ అయ్యప్ప, పంచాయతీ సెక్రటరీలు, పంచాయితీ ఏఈ ఉస్మాన్, అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్‌గా కొండ్రు పురుషోత్తం



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(జులై 02) : భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా ఎస్సీ మోర్చా ఇంచార్జ్ గా కొండ్రు పురుషోత్తం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ చేపట్టిన పల్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తానని తెలిపారు.ఎస్సీల సంక్షేమానికి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సాధించి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.తనకు ఈ పదవి బాధ్యతలు రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

- మండలంలో విద్యాధికారి పనితీరు శూన్యం -ఐదు సంవత్సరాలలో మండలంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం : ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి





శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 3) మండలంలోని ప్రతి అధికారి సమన్వయంతో పనిచేసి, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లి ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలంలో విద్యాధికారి మరియు పంచాయతీరాజ్ ఏఈ అధికారుల మినహా ప్రతి ఒక్కరు తమకు సహకరించి గ్రామాల అభివృద్ధిలో పాలు పంచుకున్నారని అన్నారు. మండలంలో అసలు విద్యాధికారి ఉన్నాడా లేదా అన్నట్లు ఆయన పనితీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనకు ఎవరు ఫోన్ చేసినా ఎత్తకుండా నిర్లక్ష్యం వ్యవస్తారని, ఏ సర్వసభ సమావేశలకు రాకుండా తప్పించుకుంటారని అన్నారు. పంచాయతీరాజ్ ఏఈ కూడా పనులకు రికార్డులు చేయకుండా నిర్లక్ష్యంతో వ్యవహరించి చాలా ఇబ్బందులకు గురిచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు అధికారులు సమన్వయంతో లేకపోతే అభివృద్ధి ఎలా జరుగుతుందని అన్నారు. తాను చదువుకున్నవాడినని, తన క్రమశిక్షణను కొందరు అధికారులు చేతకానితనంగా భావించారని తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధుల పాలన రెండు రోజుల్లో ముగుస్తున్నందున, ప్రతి అధికారి తాము పనిచేసే గ్రామాలను సొంత గ్రామాలుగా భావించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధికి తమతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు సహకరించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎంఈఓ అక్బర్ విద్య శాఖ పై సమీక్ష జరుగుతుండగా సర్వసభ సమావేశానికి రాకపోవడంతో ఎంపీటీసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులు ఉంటే మండలంలో విద్యావ్యవస్థ భ్రష్టు పడుతుందని అన్నారు. కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేడియల్ రోడ్డులో పోతున్నందున, విద్యార్థి గారి సమావేశానికి రాకపోవడంతో, తమ పిల్లల పరిస్థితి ఏంటని ఉండకల్ ఎంపిటిసి సురేందర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం రూపాయలు 12,000 ఇస్తుందని ఉపాధి హామీ ఎపిఓ నాగభూషణం తెలిపారు. మండలంలో మహాలింగాపురం మరియు పరవేద గ్రామాలకు మీసేవ కేంద్రాలను ప్రభుత్వ మంజూరు చేసిందని మహిళా సమాఖ్య ఏపీఎం భీమయ్య తెలిపారు. 65 సంవత్సరాల వయసు పైబడి అంగన్వాడి టీచర్లను మరియు ఆయాలను పదవి విరమణ చేయనున్నారని అంగన్వాడీ సూపర్వైజర్ యశస్విని వివరించారు. రోడ్ల భవనాలు, సాంఘిక సంక్షేమం, రోడ్డు రవాణా, ఎక్సైజ్, ఇరిగేషన్, పరిశ్రమలు మరియు ఉద్యాన శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదు. ఎంపీటీసీల పదవీకాలం రెండు రోజుల్లో ముస్తున్నందున అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపిటిసిలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాకా ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు మరియు మాజీ సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయం తరఫున శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, వైసీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి మరియు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# సిద్ధాపూర్ ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలి

## ★342 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి పేదల ఇండ్లస్థలాలు, ఆట స్థలాలకు కేటాయించాలి

## ★జిల్లా కలెక్టర్‌కు సిద్ధాపూర్ ప్రభుత్వ భూముల గోల్‌మాల్‌పై వివరించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జూలై 02): కొత్తూర్ మండలం సిద్ధాపూర్ గ్రామశివారులోని 342 ఎకరాల ప్రభుత్వ భూములపై వెంటనే సర్వే నిర్వహించి విలువైన ప్రభుత్వ భూముల సంరక్షించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ఇట్టి ప్రభుత్వ భూమిలో అవకతవకలకు పాల్పడ్డవారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు సిద్ధాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి గురించి మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశంకాను కలిసి వివరించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా 252,278,361 సర్వే నెంబర్లలో 15 నుండి 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండ నిలువరించి తక్షణమే సర్వే నిర్వహించి ఇట్టి భూమిలో పేదలకు ఇళ్ళ స్థలాల కేటాయింపుతో పాటు ఆట స్థలానికి కేటాయించాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.అదేవిధంగా భూములు కోల్పోయి పరిహారం పొందకుండ నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు వివరించారు.

# నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్–కాంగ్రెస్ పార్టీలు దొందూదొందే





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 02) : శంషాబాద్ మండల బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుధ్యోగుల సమస్యలపై ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకి వినతిపత్రం సమర్పించారు. నీళ్లు నిధులు నియామకాల పేరిట తెంగాణ రాష్ర్తం ఏర్పడ్డ నాటి నుండి నియామకాల విషయంలో నిరుధ్యోగులకు బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు మోసం చేస్తున్నాయని ధర్నా నిర్వహించారు. గత బీఆర్ఎస్ నిరుధ్యోగులకు మొండి చెయ్యు చూపించిన విధంగానే నేడు కాంగ్రెస్ ప్రభూత్వం కూడా అదే విధానాన్ని అనుసరిస్తు దొందూదొందుగానే వ్యవహరిస్తున్నాయని హామీలను నెరవేర్చకుండ మోసం చేసుందని నిరుధ్యోగుల తరపున బీజేవైఎం కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తుదన్నారు. ఈ నియంతృత్వ ప్రభూత్వం కనీసం స్పందన లేకుండ కాలం గడుపుతుందన్నారు. నిరుధ్యోగుల పట్ల నిర్లక్ష్యం వమిస్తుంది కావున నిరుధ్యోగుల సమస్యలు జిల్లా కలెక్టరు తెలియ చేయాలని శంషాబాద్ తహసీల్దార్‌కి బీజేవైఎం తరపున వినతి పత్రం సమర్పించారు. బీజేవైఎం తరపున తెలంగాణ ప్రభూత్వానికి పెట్టిన డిమాండ్‌లు గ్రూప్‌వన్ ఫిలింనరీలో 1:100 ప్రకారం క్వాలీఫై చేయాలి. గ్రూప్‌టు త్రీలో అదనంగా పోస్టులు పెఉంచాలి. మెగా డీఎస్సీతో 25వేల టీచరు పోస్టులు భర్తీ చేయాలి. అన్ని నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేసన్లు కల్పించాలి. పోలీసు ఉధ్యోగాల నియామకాల్లో అభ్యర్ధులకు అన్యాయం చేస్తున్న జీఓ 46ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ బీజేవైఎం రూరల్ పట్టణ అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, వంశీ యాదవ్ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆమనగల్లు నూతన ఎస్.ఐ శ్రీనివాసులుకు కాంగ్రెస్ నాయకుల సత్కారం




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 02): ఆమనగల్లు నూతన ఎస్.ఐగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును మంగళవారం కాంగ్రెస్ జిల్లా నాయకులు రవీందర్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్.ఐ ని శాలువాలతో సత్కరించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ స్పోక్స్‌పర్సన్‌గా గాజుల రాహుల్ నియామకం



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 02) : భారతీయ జనతాపార్టీ స్పోక్స్‌పర్సన్‌గా శంషాబాద్‌కు చెందిన గాజుల రాహుల్‌ని నియమించింది అదిష్టానం. నామీద నమ్మకముంచి నాకు ఈ బాధ్యతను అప్పగించిన బీజేపీ అధిష్టానానికి బీజేపీ కుటుంభ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు గాజుల రాహుల్. బీజేపీ సిద్దాంతం, ఆదర్శాలకు, అంకితమై నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ, చితంత శుదిందతో నాకర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని ఈసందర్భంగా రాహుల్ అన్నారు. పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యకార్యక్రమాల్లో పాల్గొంటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉధ్యమాలువ చేపడుతామని బీజేపీ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి నిబద్దతతో పని చేస్తానని గాజుల రాహుల్ ఈ సందర్భంగా అన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (జులై 02) : తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో స్థానం కల్పించాలని రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుడ్ల అర్జున్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గం అయిన మలక్ పేట్ నియోజకవర్గం నుండి మల్ రెడ్డి రంగారెడ్డి రెండు సార్లు గెలుపొంది ప్రజాసేవ చేసిన అనుభవం ఆయనకు ఉందని అన్నారు.రంగారెడ్డి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవిని కేటాహిస్తే ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్నే కాకుండా రంగారెడ్డి జిల్లాన్నే మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన తెలిపారు.

# జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఘనంగా సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 02): కందుకూరు మం డలం నుండి జిల్లా ప్రాదేశిక సభ్యునిగా ప్రాతినిధ్యం వహించి ప్రజా క్షేత్రంలో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బొక్క జంగారెడ్డికి ఘనంగా సన్మానించారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాయలం జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జడ్పీటీసీల వీడ్కోలు సమావేశంలో మెమెం టో అందజేసి, శావాలతో సన్మా నించారు.

# విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 02): విద్యాద్ఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన కందుకూరు మండలం బాచుపల్లిలో చోటు చేసుకుంది. బాచుపల్లి గ్రామానికి చెందిన పగడాల యాదయ్య విత్తనాలు వేయడానికి నాగలి, ఎద్దులతో కూలికి వెళ్లాడు. పొలం దున్నతున్న సమయంలో పొలంలో ఉన్న కరెంట్ స్థంబం సపోర్ట్ వైర్‌కు ఎద్దు తాకడంతో విద్యుత్ సరఫరా అయి అక్కడిక్కడే మృతి చెందడంతో రైతు కన్నీరుమున్నీరు అయ్యాడు. ఘటన స్థలంలో మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ సందర్శించి, ఎద్దు కోల్పోయిన రైతును ప్రభుత్వ సహయంతో ఆదుకోవాలని కోరారు.

# రూ. 3లక్షల 5వేలు పలికిన చికెన్, మటన్‌షాపుల వ్యర్థాల తరలింపు వేలం

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 02): ఆమనగల్లు మున్సిపాలిటి పరిధిలోని చికెన్, మటన్‌షాపుల నుండి వ్యర్థాల తరలింపుకు సంబంధించి మంగళవారం నిర్వహించిన వేలంపాటలో ఆంజనేయులు అనే వ్యక్తి 3లక్షల 5వేల రూపాయలకు చికెన్, మటన్ వ్యర్థాల తరలింపు హక్కును పొందినట్లు మున్సిపల్ కమీషనర్ వసంత తెలిపారు. ఈ మేరకు వేలం పాటలో మొత్తంగా ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా ఆంజనేయులు వేలం పాటలో చికెన్, మటన్ వ్యర్థాల హక్కును పొందినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారని కమీషనర్ వసంత తెలిపారు.

# నందిగామ మండలంలో చినుకుపడితే.. చీకటే

## ★శివరాత్రిని తలపిస్తున్న విద్యుత్ కోతలు – అల్లాడుతున్న స్థానికులు ★కరెంట్ గురించి అడిగితే అదిగో.. ఇదిగో అంటూ దాటవేస్తున్న అధికారులు ★విద్యుత్ సమస్య శాశ్వత పరిష్కారానికి ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు చొరవచూపాలని వేడుకోలు

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 02): రాష్ట్రంలో విద్యుత్ కోతలే లేవని ఓ వైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు మొదలు పలువురు మంత్రులు ప్రకటిస్తుండగా నందిగామ మండలంలో మాత్రం చినుకు పడితే చాలు చీకటే అన్న చందంగా చిన్నపాటి వర్షానికి సైతం విద్యుత్ కోతలు విధిస్తుండడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేళాపాలా లేకుండ రాత్రిపూట కోతలు విధిస్తుండడంతో ఇండ్లలో దోమల బెడదతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఎప్పుడొస్తుందని ఆ శాఖ ఉద్యోగులు, ఏఇని అడిగితే అదిగో.. ఇదిగో అంటూ దాటవేస్తున్నారే తప్ప కరెంట్ కోతలను నిలువరించలేకపోతున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవచూపి నందిగామ మండలంలో విద్యుత్ కోతలు లేకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని నందిగామ మండల ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయంలో 'నిశ్శబ్ద విప్లవం'

## - రాశి మిత్ర సహకారంతో ఆధునిక పద్ధతులు

## - ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సమూల మార్పులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ : వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. సంప్రదాయ వ్యవసాయంలోని సంక్లిష్టతలకు ఇది స్వస్తి పలికేలా చేసింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు వెళ్లేలా చేసింది. దీంతో రైతులు అధిక దిగుబడులు సాధించారు. రాశి మిత్ర సమిష్టి ప్రయత్నాలు సమాజాన్ని సుసంపన్నం చేయడానికి ఎంతగానో తోడ్పడ్డాయి. రాశి మిత్ర ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సందర్భంగా రాశి సీడ్స్ కాటన్ బిజినెస్ మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణరావు హెచ్‌జీ మాట్లాడుతూ అశోక్ వంటి రైతుల సానుకూల అభిప్రాయాలను గుర్తించామన్నారు. రాశి మిత్రలో నమోదు చేసుకున్న రైతుల వ్యవసాయ నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నామని తెలిపారు. ఇది ఒక మంచి కోసం రైతులు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు.